జానకి రామయ్యగారికి ఇద్దరు భార్యలు, మొదటి భార్య అయిన పార్వతమ్మగారికి సంతానం లేకపోవటంచేత రెండో వివాహం చేసుకున్నారు. కొన్నాళ్ళకి ఇద్దరు భార్యలకు ఇద్దరు కుమారులు పుట్టారు. ఆతరువాత కొన్నాళ్ళకి పార్వతమ్మ తనకొడుకుగోపీ ముద్దుముచ్చటలు చూడకముందే గతించింది. గోపి సవతితల్లి పెట్టుపోతలకి తలబిగ్గ పలిసివచ్చింది.

సౌమిత్రమ్మ తన కుమారుడు రాముని చూచినంత ప్రేమగా గోపిని చూచేదికాదు. ఇది అలుసుగా తీసుకుని రాముకూడా గోపీమీద లేనిపోని చాడీలు చెప్పి చీవాట్లు పెట్టించి, తాను మహా తెలివయిన వాడినని ఋజువు చేసుకునేందుకు ప్రయత్నించేవాడు.

గోపీ చాలా ఉదారస్వభావుడు. సవతితల్లి రాముల ప్రవర్తన గురించి ఎవరితోనూ చెప్పుకునే వాడుకాదు. అసలు మనసులో నయినా పెట్టుకునే వాడుకాదు.


వి. ఎస్. చెన్నారి

## ★ జూదరి ★

ర్చారు. నాజన్మలో నేను నీ ఋణం తీర్చలేను." ఇలా చెప్తుండగా ఆయన కళ్ళల్లోనీరు తిరిగింది నెల్ కూడా ద్రవించి పోయింది. ఒక్కమాట చెప్పలేకపోయింది, కళ్ళలో నీరే తిరిగి కృతజ్ఞత ప్రకటించి సెలవుతీసుకొని బయలుదేరింది. తాత మెల్లిగా నెల్ ని అనుసరించాడు.

ఆ ప్రయాణానికి అంతు అంటూ ఉన్నదా లేదా అనిపించింది. దారి పొడుగునా కంటికి ఇంపుగా ఉండేది ఒక్కటి కనిపించ లేదు. ఎండ మహా తీక్షణంగా ఉన్నది. అలాగే వారిద్దరూ నడకసాగించారు.

(ఇంకా వుంది)



"నోళ్ళుల వేళ్ళులు పాలబుగ్గలా ఎక్కడచూస్తే అక్కడ విహారి—"

—ఫోటో: ఉప్పలూరి వెంకట శ్రీనివాసరావు, విజయవాడ.

# ★ తెలుగు నోట్సు ★

గోపికి తనఇంట్లో జరుగుతున్న అన్యాయంగురించి జానకిరామయ్య గారికి తెలియకపోలేదు. కాని, సౌమిత్రమ్మగారి నోటికిభయపడి చూచీచూడనట్టే పోతుండేవాడు.

రాముకంటెగోపికి యింట్లోవసతులు తక్కువయినప్పటికీ, క్లాసులో గోపికి మంచిమార్కులొచ్చేవి. అందరూ గోపీనిమెచ్చుకునేవారు. రాముకిది కిట్టేదికాదు. ఉకసి ఇంట్లో ఏదోవిధంగా తీర్చుకొనేవాడు.

ఆయేడుఇద్దరూ స్కూల్ ఫైనల్‌కువచ్చారు. జానకిరామయ్యగారు ఇద్దర్నీ చెరో టీచరువద్ద ట్యూషన్‌కి ఒదలిపెట్టారు. పరీక్షలు దగ్గర పడుతున్నాయి.

'ఈ నాలుగురోజులూ సినిమాలకీ, షికార్లకీతిరగకుండా పైవేటుకెళ్ళి శ్రద్ధగాచదవండ'ని జానకిరామయ్యగారు కొడుకులిద్దరికీ హుకుం జారిచేశారు.

ఆరోజు ఏదో మంచి ఇంగ్లీషు పిక్చర్ ఆడుతున్నదని రాముకి తెలిసింది. ఆ వూళ్ళోకి ఏకొత్తపిక్చర్ వచ్చినానసరే రాము మొదటిరోజే హాజరు అవుతాడు. లేకపోతే నిద్రపట్టదు. ట్యూషన్‌కి వెళుతున్నట్టు పుస్తకాలు చంకన బెట్టి, తల్లిదగ్గర రహస్యంగా డబ్బు వసూలుచేసుకుని బయట పడ్డాడు. రాముకి సినిమాథియేటర్లో ఒకబెంచీమీద ఏదోపుస్తకం అవుపించింది. బహుశా'మ్యాటినీ'కి వొచ్చిన వాళ్ళెవరో వదలిపెట్టి వెళ్లుంటారు. ఆపుస్తకాన్ని తీసుకున్నాడు. "లిఫ్‌కో తెలుగునోట్సు" పుస్తకంమీద గోపీపేరు ఉన్నది. గోపీమ్యాటినీకి వచ్చిఉండాలి. లేదా,గోపీవద్దపుస్తకం పుచ్చుకున్న మరెవ్వరయినా వచ్చిఉండాలి. లేకపోతే ఈపుస్తకం ఇక్కడికెలా వస్తుంది?— ఎలానయితేనేం? నాన్నగారికి పుస్తకం చూపెట్టి థియేటర్లో దొరికింద అనిచెబితే గోపీకి చీవాట్లుపెట్టించవచ్చు, కాని తానుపిక్చర్‌కు వెళ్లినట్టుమాత్రం నాన్నగారికి తెలియకూడదు.

పిక్చర్ పూర్తయింది. నాన్నగారితో ఎలాచెబితే తనవిషయం బయటపడకుండా గోపీకి బాగా చీవాట్లు లభిస్తాయోదారిలో ఆలోచించుకువచ్చాడు.

అప్పుడే ట్యూషన్‌నుంచి వస్తున్నట్లు నటిస్తూ "నాన్నగారూ! రంగయ్యపంతులుగారబ్బాయి రెండో ఆటకి వెళ్లాడుట. థియేటర్లోపడిఉందట ఈపుస్తకం. 'అసలిది అక్కడికెలా వెళ్లిందో కనుక్కోండి గోపీని" అంటూ పుస్తకాన్ని జానకిరామయ్యగారి ముందు పెట్టేడు. మధ్యాహ్నం జానకిరామయ్యగారు ఆఫీసునుండి


ఆంధ్రపత్రిక

మన్మథ ఉగాది సంచిక

ప్రముఖ కళాకారుల కథలతో, నాటికలతో కావ్యఖండికలతో, వ్యాసములతో అనేక త్రివర్ణ చిత్రములతో, రేఖాచిత్రములతో సర్వాంగసుందరంగా ఉగాదినాటికి (మార్చి 25) వెలువడుతుంది.,

ముఖచిత్రం: రతిమన్మథులు

మీ సమీపమునగల ఆంధ్రపత్రిక ఏజంటువద్దగాని మాకు వ్రాసిగాని మీ ప్రతిని వెంటనే రిజర్వు చేయించుకోండి

మన్మథ సంవత్సర పంచాంగము సహా

వెల రు 2-0-0 మాత్రమే

* పోస్టుద్వారా పంపుటకు ప్రతి 1 కి ప్యాకింగ్ పోస్టేజి అ. 15/లు అదనము

మేనేజరు, ఆంధ్రపత్రిక.

వస్తుంటే తోటి గుమాస్తా రాజారావుగారు నిన్న మావాడు మీ గోపీనడిగి తెలుగునోట్సు తెచ్చుకున్నాడట, మీరు వెళ్ళేటప్పుడు మరిచిపోకుండా పట్టుకుపోండి, అని తన చేతికిచ్చిన విషయం చటుక్కున జ్ఞాపకానికి వచ్చింది. జానకిరామయ్యగారే ఆఫీసునించితిన్నగా మ్యాటినీకెళ్ళి పుస్తకాన్ని అక్కడే వదిలిపెట్టివచ్చారు.

పోతే, రంగయ్యగారబ్బాయి ఇంతకుముందే రాముకోసం వొచ్చాడు. 'రాము ట్యూషన్లో లేడూ?' అని అడిగితే 'లేదండి. అసలు నాన్నగారు ఇంట్లో లేరు' అని చెప్పాడు.

జానకిరామయ్యగారికి రాము ఆడుతున్న నాటకం క్షణంలో అర్థమైపోయింది.

"ఓహో అలాగా? అయితే తమరుతిన్నగా ప్రయివేటునించేనా రావడం?" అని అడిగారు.

"అవునండీ, కావలిస్తే రంగయ్యగారబ్బాయినడగండి" అని బుకాయించాడు రాము.

"ఆహా! అయితే కాస్తయిలా రామ్మా" అని, దగ్గరికిపిలిచి రాము చొక్కాజేబులో చెయ్యివేసేనరికి సగంచించిన సినిమా టిక్కెట్టూ చిల్లరడబ్బులూ దొరికిపోయినాయి.

ఏపాపం ఎరుగని గోపీ మీద చాడీలు చెప్పినందుకు జానకిరామయ్యగారు అగ్గయినారు. ఆయనకి కోపం రాదు. వచ్చెనా దూర్వాసుడంతటివాడు.

రాముకీ— రాముని అలా తయారు చేస్తున్న సౌమిత్రమ్మకీ గూడా ఆరోజు బాగా చీవాట్లు అమరినాయి.

తనస్థితి 'మెయ్యబోయి మెడకు వేసుకున్నట్ట'యి నందుకు అమితంగా విచారమేసింది రాముకి.

ఎలాగయితేనేం, ఆనాటినుండి గోపీమీద చాడీలు చెప్పాలంటే మాత్రం, గుండెల్లో గుర్రాలుపరుగెత్తేవి, ఎటుబోయి ఎటువొస్తుందోనని. ★

# దేవకన్య

భూలోకమంతటా తిరిగి దేవలోకానికి వెళ్ళబోతున్న దేవకన్య ఒకచోట ఒకతోటలో పచ్చికమీద పడుకుని నిద్రపోతున్న ఒక బాలికను చూసింది.

"ఎంత అందమైన బాలిక! మానవ బాలిక కాదేమో! దేవలోకంనుండి ఎవరో దొంగిలించుకుని వచ్చారేమో" అనుకుంది.

మానవబాలిక అవునో కాదో తెలుసుకోవాలని కుతూహలంతో ఆమె నేలకు దిగివచ్చింది. బంగారపు తీగలవలె మెరిసే సన్నటి రెండువేళ్లతో ఆ బాలిక బుగ్గలను నొక్కిచూసింది.

నోటిదగ్గిరగా, పెదవులకు పక్కగా, చిరునవ్వుల వలయం అంతమయ్యేచోట ఆమె వ్రేళ్లు ఆనినవి. "అబ్బే, దేవలోకపు బాలిక కాదు. మామూలు మనిషే," అనుకుని తనదారిన వెళ్ళిపోయింది.

కాని ఆమె వ్రేళ్లుంచిన చోట గుర్తులుమాత్రం అలాగే వుండిపోయాయి.

అందుకే ఓ అందాల చిన్నారీ! నువ్వు చిరునవ్వునవ్వినప్పుడు నీబుగ్గలమీద రెండు సొట్టలు సాక్షాత్కరిస్తాయి— దేవలోకపు దేవకన్యక వ్రేళ్లు తాకిన పసిడిగుర్తులు!

అందుకే ఓ అందాల బాలా! నిన్నెప్పుడూ నవ్వించడానికే అందరూ ప్రయత్నిస్తారు. నువ్వు నవ్వినప్పుడల్లా మల్లె మొగ్గల వంటి బుగ్గలపైన చక్కని పసిడి సొట్టలు తళుకుమంటాయి! ★


రవి టాయ్‌లెట్స్- అందముకు, వర్చస్సుకు రవిగ్లిసరిన్ సోప్:




అన్ని కాలములలో, ముఖ్యముగా వేసవి కాలములలో వాడదగినది. శరీరమును మృదువుగను, కాంతిగను ఉంచును.

రవి వెజిటబుల్ హేరాయిల్: శిరోజములను విస్తారముగా పెంపొందించును. దాని చక్కని సున్నితమైన సువాసన అందరికి ఆనందము కలుగచేయును.

రవిస్నో:- ముఖవర్చస్సును కాపాడి, విలాసమును పెంపొందించును.

సోల్ ఏజెంట్లు. ది న్యూస్టార్ & కో.,
10, వైద్యనాథ మొదలి వీధి,
తండియార్పేట, మద్రాసు 21.